


# నవభూమి

## జిల్లా అనుబంధం

15 ఆగస్టు,2025 శుక్రవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


# జిల్లా ఎస్పీ ఎదుట ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు





**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81, 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబాలతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న ఆరుగురు మావోయిస్టు పార్టీ సభ్యులు, ముగ్గురు మహిళా సభ్యులు) పీపీసీ ఎమ్/ఏ సి ఎం – ఒకరు, పార్టీ సభ్యులిద్దరు –02, మిలిషియా సభ్యులు ముగ్గురు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వద్ద లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోఈ సంవత్సరం జనవరి–2025 నుండి ఇప్పటివరకు వరితో కలిపి 306 మంది మావోయిస్టు దళసభ్యులు వివిధ హోదాలలో అనగా డి వి సి ఎం లు నలుగురు, 20 మంది ఏ సి ఎం లు, 39 మంది పార్టీ సభ్యులు, 110 మంది మిలిషియా సభ్యులు, ఆర్ పీసీ సభ్యులు 35, మంది, మరో47 మంది, చైతన్య నాట్య మండలి సభ్యులు 30, జి ఆర్ డి సభ్యులు 21 జనజీవన స్రవంతిలో కలిసి, తగిన పునరావాస సౌకర్యాలకు పొందారు. క్షీణదశలో ఉన్న మావోయిస్టు పార్టీ భవిష్యత్తును చూసి, క్రిందిస్థాయి క్యాడర్లు పై స్థాయి క్యాడర్ల ఆదేశాలను వ్యతిరేకించి, రహస్య ఉద్యమ జీవితం నుండి బయటకు వచ్చి తమ, తమ గ్రామాలకు వెళ్లి కుటుంబాలతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం ఇప్పటి వరకు 306 మంది సాయుధ దళ సభ్యులు కేవలం ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే జనజీవన స్రవంతిలో కలిసి తమ కుటుంబాలలో శాంతియుత జీవనం గడుపుతున్నారు. అడవుల్లో ఉన్న ఆదివాసి గ్రామాల ప్రజలు మావోయిస్టు పార్టీకి సహకరించకపోవడం వలన చివరికి ఆహార పదార్థాలు కూడా లబించకపోవడంతో అన్ని స్థాయిల్లో ఉన్న క్యాడర్ల ఆరోగ్యం క్షీణించిందని, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతంకు నడిచి వెళ్లే శక్తి కూడా లేదని తెలుస్తుంది. 90శాతం పైగా క్యాడర్, నిరుపేద ఆదివాసిలు, తమ కుటుంబ అభివృద్ధి ముఖ్యమని తలచి పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. ఇది చాలా శు భపరిణామని ఎస్పీ రోహిత్ రాజు అభిప్రాయపడ్డారు. గురువారం లొంగిపోయిన ఆరుగురు మావోయిస్టు దళ సభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయల చొప్పున మొత్తం నగదు లక్షన్నర ఇచ్చారు. తదుపరి వారి ర్యాంకుల వారిగా మిగతా నగదును, ఆధార్ కార్డులు మరియు బ్యాంక్ అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాలలో మిగతా మొత్తం ను చెక్కుల రూపంలో జమ చేస్తారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసిల ఆవివృద్ధి, సంక్షేమం పట్ల ఎంతో సానుకూలంగా స్పందిస్తుంది. పోలీసు శాఖ కూడా తన వంతు కృషి చేస్తుందని,కర్రి గుట్టలలో గల అటవ సంపదను రక్షించడానికి ఆ సంపదను ఆదివాసిలు స్వేచ్ఛగా ఉపయోగించుకోవడానికి కావలసిన పోలీసు క్యాంపులను కేంద్ర బలగాలు ఏర్పాటు చేయబోతున్నాయని ఎస్పీ వెల్లడించారు. మీరు నమ్మకంతోనో లేదా భయంతోనో మావోయిస్టు పార్టీకి ఎంత సహకరించినా మీ ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవు. కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధితో కూడిన ప్రజల శాంతియుత జీవనం మా పోలీసుల నినాదమని ఆదివాసి ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు

# గవర్నర్ తేనేటి విందుకు మొక్కల ప్రియుడికి ఆహ్వానం

**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తించి, హరిత దీక్షను ప్రారంభించిన మొక్కల రాజశేఖర్ , స్వాతంత్ర దినోత్సవ సంబరాలు పురస్కరించుకొని గవర్నర్ భవన్ ఇస్తున్న తేనేటి విందుకు ఆహ్వానాన్ని అందుకున్నారు. ప్లాస్టిక్ బొకేలు వద్దు పచ్చని మొక్కలే ముద్దు, ప్రకృతి హరిత దీక్ష, మట్టి గణపతి, ప్రతిరోజు ఒక మొక్కనీ నాటే కార్యక్రమాన్ని చేపట్టి నేటికి 1871రోజు. ఈ కార్యక్రమాన్ని గుర్తించి గత సంవత్సరం సెప్టెంబర్ 29న, 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు. భారత ప్రభుత్వం ఢిల్లీ లో నిర్వహించిన కర్తవ్య పద లో వేడుక నాకు సైతం ఈ ఏడు జనవరి 26న ఆహ్వానించారు. కె ఎన్ రాజశేఖర్ ప్రకృతి ప్రేమికుడు, సింగరేణియన్ అయినందున ఆ సంస్థ నుండి నాలుగు సార్లు అవార్డు తీసుకున్నాడు, సంస్థ సీఎండి బలరాం నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ల ప్రత్యేక సంస్థలను అందుకున్నారు. కె ఎన్ రాజశేఖర్ ప్రకృతి సేవా కార్యక్రమాల్ని గుర్తించి,



ఆగస్టు 15న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీష్ణుదేవ్ వర్మ రాజ్ భవన్ లో ఇచ్చే తేనీటి విందులో అ తి ది : గా పా ల్గొ నా ల్సిం ది గా కోరుతూ కె ఎన్ రాజశేఖర్ కు గురువారం ఆహ్వాన పత్రికను పంపించారు. ఈ సందర్భంగా ఆయనను సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ జి ఎం దామోదర్ , డిప్యూటీ ఇంజనీర్ రాజీవ్ కుమార్, సంగం వెంకట పుల్లయ్య, మహమ్మద్ ముస్తఫా, ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ జి సుగుణ రావు, దశరద్, గుండపనేని సతీష్, లగడపాటి రమేష్ చంద్, ప్రకృతి ప్రేమికులు రాజశేఖర్ ని అభినందించారు.

# 21న బెండాలపాడుకు సీఎం రేవంత్ రెడ్డి

**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** చంద్రుగొండ మండలం బెండాలపాడు లో పూర్తి అయిన 312 ఇందిరమ్మ ఇళ్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం వెల్లడించారు. ఆయన ఇరిగేషన్ డెవలమెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి గ్రామం లో సీఎం పర్యటన ఏర్పాట్ల గురించి పరిశీలించేందుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, కొత్తగూడెం డిఎస్పీ షేక్ అబ్దుల్ రహ్మాన్ తో కలిసి జారే పర్యటించారు. గ్రామంలో మొత్తం అందరికి



ఇళ్ళు మంజూరు చేశామని ఎమ్మెల్యే చెప్పారు.

# డిసిసిబి, పిఎసిఎస్ పాలకవర్గాలకు తీపి కబురు

**టేకులపల్లి ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి), ప్రాథమిక సహకార సంఘాల (పిఎసిఎస్), టీజీసిఏబి పాలక వర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలం ఈనెల 14వ తేదీతో ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం సెక్షన్ 32 (7 )(ఏ) కింద మరో ఆరు నెలల



పాటు పాలకవర్గాల పదవీ కాలాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

# మండల విద్యాభివృద్ధికి కృషి చేస్తా

## ❑ ఎంఈఓ మన్మోహన్ రెడ్డి

**ఏన్కూరు, నవభూమి, ఆగస్టు 14 :** మండల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఎంఈఓ మన్మోహన్ రెడ్డి అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో గురువారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారం హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా చేస్తూ ఇక్కడ ఎంఈఓ బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. మండలంలో గత ఏడాది అన్ని పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం సైతం వంద శాంతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతోపాటు పాఠశాలలో అన్ని వనరులు కల్పించి విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా చూసు కుంటానన్నారు. ఉపాధ్యాయులంతా సమయానికి పాఠశాలలకు హాజరై విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ ను పి ఆర్ టి యు, యు టి ఎఫ్ సంఘ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బానోతు గోపి, బత్తుల వెంకటేశ్వర్లు, కూరాకుల సైదయ్య, జర్పుల పుల్లయ్య, నాగేశ్వరరావు, కిరణ్, రవిలాల్, హథిరాం, వెంకటప్పయ్య, నరసింహారావు, రమేష్, సురేష్,లక్ష్మ,వర్మ పాల్గొన్నారు.



## జమలాపురంలో తెలుగుదేశం శ్రేణుల సంబరాలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 14:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందుల జడ్పిటిసిని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడంతో మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో పార్టీ మాజీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు వాసిరెడ్డి శివకుమారి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందుల సామేలు ఆధ్వర్యంలోఘనంగా సంబరా లు చేసుకున్నారు.నాయకులు కార్యకర్త లు మిఠాయిలు పంచి,పెద్ద ఎత్తున టపా సులు కాల్చారు.శివకుమారి,సామేలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ గెలవని చోట భారీ మెజార్టీతో గెలవడంతో నాయకులు కార్య కర్తలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పిన్నబోయిన రాజా, నంద్యా,రవి,రమేష్,నరసింహారావు,లక్ష్మీ రామ్ తదితరులు ఉన్నారు.

## మండలంలో బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



**ఎర్రుపాలెం, నవభూమి ,ఆగస్టు 14 :** శుక్ర వారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రుపాలెంమండలంలో జిల్లా కిషన్ సెల్ కార్యవర్గసభ్యులు నూతక్కి నరసింహారావు,మండలఅధ్యక్షుడు కోమ్మి నేని కృష్ణారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా తిరంగా ర్యాలీ యాత్రను నిర్వ హించారు.నాయకులు,కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై పార్టీ జెండాలను చేతభూని పలుగ్రామాలలో తిరంగార్యాలీ నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో అనుమోలు సురేష్,ఎస్సీ మోర్చా సభ్యులు దేవరకొండ కోటేశ్వరరావు,మండల పార్టీ ప్రధాన కార్య దర్శి కత్తి రవి,ఉపాధ్యక్షులు అచ్చారావు, కృష్ణారెడ్డి,కాలసాని రాంబాబు,గరికపాటి పురుషోత్తం,రాంబాబు,మురళి,జస్వంత్, మోహనరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొ న్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో

**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు14:** బంగాళాఖాతంలో అల్ప పీడనద్రునితో భారీగా కురుస్తున్న వర్షాల వలన పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని ఎంపీ డీవో బి సురేందర్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బనిగండ్ల పాడు-తక్కెళ్ళపాడు గ్రామాలమధ్య పొంగి పొర్లుతన్న నీటి వృద్ధుతిని ఏపిఎం హరి నారాయణ,గ్రామ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు.ప్రజలంతా వర్షాలు తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని నీటి ప్రవాహాన్ని దాట వద్దన్నారు.భారీ వర్షాల తో నీరు రోడ్ల పైకి వచ్చే అవకాశం ఉందని అవసరమైతేనే బయటకు రావాలని, చేపల వేటకు వెళ్ళవద్దని,వర్ష ప్రభావ ప్రాంతాలలో ద్విచక్ర వాహనలపై ప్రయాణాలను చేయవద్దని సూచించారు.



# పాల్వంచలో యువకుల వీరంగం

- ఒకరికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం
- ఖమ్మం తరలింపు





**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** పాల్వంచలో కొందరు యువకులు రోడ్లపై వీరంగం సృష్టిస్తున్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటూ పోలీసు వ్యవస్థను అపహాస్యం పాలు చేస్తున్నారు. దాడులకు తెగబడుతున్నారు. పాల్వంచ వికలాంగుల కాలనీ చెందిన నరేష్ పై అంబేద్కర్ సెంటర్ లో పాల్వంచ పట్టణంలోని ఓ ప్రాంతానికి చెందిన యువకులు, కొందరు.మహిళలు కలిసి వికలాంగుల కాలనీకి చెందిన ఎలక్ట్రిషన్ నరేష్ పై గురువారం దాడి చేసి తీవ్రంగా కొట్టారు. ఇంతలో ఇద్దరు పోలీస్ కానిస్టేబుళు వచ్చి నరేష్ ను దాడి చేస్తున్న యువకుల భారీ నుండి కాపాడి పక్కకి తీసుకువెళ్లారు. అనంతరం నరేష్ ను పాల్వంచ ఆసుపత్రి కి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. పెద్ద ఎత్తున యువకులు గుమిగుడి ఇలా దాడి చేయడంతో ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం నెలకొన్నది. ఎవరేం చేస్తున్నారో ఎందుకు కొడుతున్నారో అర్థం కాక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. కాగా కొత్తగూడెం,పాల్వంచ, రామవరం తదితర ప్రాంతాల్లో యువకులు సాయంత్రం పూట కొన్నిసార్లు పట్ట పగలు కూడా రెచ్చిపోతున్నారు.బ్యాచులుగా ఏర్పడి కొట్టుకుంటున్నారు. ముఖ్యంగా వైన్ షాపులు, బెల్ట్ షాపుల వద్ద ఈ ఆకతాయిల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పోలీసులు లాఠీలకు పని చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ బ్యాచ్ లకు తోడుగా కొందరు. యువకులు గంజాయి మత్తులో వీరంగం సృష్టిస్తున్నారని ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఏదేమైనాప్పటికీ ఇటువంటి బ్యాచుల ఆగడాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉన్నతాధికారులు ఈ సంఘటనల పై ద్రుష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా పాల్వంచ లో దాడికి గురైన యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది.

## అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్సరే

# రక్తనిధి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే జారే





**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 14 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బ్లడ్ బ్యాంక్ మరియు అత్యాధునిక డిజిటల్ ఎక్సరే సెంటర్ ను ప్రారంభించారు. అశ్వరావుపేట ఏజెన్సీ ప్రాంతంలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో రక్తం కోసం తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లు. ఏళ్ళ తరబడి అత్యవసర సమయాల్లో బ్లడ్ కావాలంటే కొత్తగూడెం సత్తుపల్లి ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేది. స్థానిక ఎమ్మెల్యే చొరవతో రక్తనిధి ఏర్పాటు అవడంతో ఏజెన్సీ వాసులు కష్టాలు తీరనున్నాయి. అత్యాధునిక ఎక్స రే సెంటర్ ను సైతం ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం రక్త నిధి ప్రారంభోత్సవ సందర్భంగా రక్తదానం చేసిన వారికి వైద్య సిబ్బంది పండ్ల రసాలు ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, మెడికల్ సూపడెంట్ రాధ రుక్మిణి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ నీకేష్, డాక్టర్ అర్షియా, డాక్టర్ ప్రకాష్, నర్సింగ్ ఆఫీసర్స్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాంబాబు , జూపల్లి రమేష్, ఫార్మసీ సతీష్, కృష్ణ జిలాని సురేష్ వైద్య సిబ్బంది పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను తీర్చి రైతులను ఆదుకోవాలి

- బీఆర్ఎస్ పార్టీ నేత లకావత్ గిరిబాబు డిమాండ్



**జూలూరుపాడు, ఆగస్ట్ 14 (నవభూమి ప్రతినిధి)** పంటలు ఏపుగా పెరుగుతున్న తరుణంలో కావలసిన ఎరువు యూరియ గత కొంతకాలంగా అవసరానికి తగిన రీతిలో సరఫరా లేకపోవుట వలన రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తక్షణమే తగినంత సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు. గురువారం బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సొసైటీ డైరెక్టర్ లతో కలిసి స్థానిక సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షంకు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం మాటలకే పరిమితమయిందని ఇచ్చిన వాగ్దానాలను మరచి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.గత కెసిఆర్ ప్రభుత్వంలో యూరియ కోసం రైతులు ఇంతటి దైన్యం స్థితిని ఎదుర్కొనాల్సి రావటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి యూరియా కొరత తీర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి,లకావత్ హేమ్లా, బి ఆర్ ఎస్ నాయకులు భూక్యా సేవా తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలు -పత్తి పంట సంరక్షణపై రైతులకు అవగాహన



**ఎర్రుపాలెం, నవభూమి,ఆగస్టు14 :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షా లకు నీట మునిగిన ప్రత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి సాయి శివ ఏఈఓలు,రైతులతోకలిసిపరిశీలించారు. మండల పరిధిలోని ఎర్రుపాలెం,కేసిరెడ్డి పల్లి,బనిగండ్లపాడు గ్రామాలలోని ప్రత్తి పంటలను సందర్శించి రైతులకు నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తి పంట దెబ్బతినే అవకాశంఉందని రైతులందరు ఎప్పటికప్పుడు తమ పొలంలోని నీరు బయటకు వెళ్లి పోయేలా చిన్నచిన్న కాలు వలు చేసుకోవాలి అని తెలియజేశారు. ఎక్కువ నీరు నిలబడినచోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉందని,నీరు నిల బడిన చోట 10 గ్రాముల యూరియాను లేదా 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటిలో కలుపుకొని వారంలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు.అంతే కాకుండా ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాములు లేదా కారబేండెజిమ్ 1 గ్రాము లీటర్ నీటిలో కలిపి మొక్క వేరు వ్యవస్థ తడిచేలా పిచికారి చేసుకోవాలని వివరించారు .యూరియాని ఒకేసారి కాకుండా 20 రోజులు వ్యవధిలో దఫదఫా లుగా ఎకరానికి 20 కేజీల యూరియా, 10కేజీల పొటాష్ తో కలిపి వాడాలని సూచించారు.90 రోజుల పంటకాలం తర్వాత పైపాటుగా ఎటువంటి ఎరువు లను వేయరాదని తెలియజేశారు.రైతు లందరూ నానో యూరియా వాడకం అలవాటు చేసుకోవాలని దాని ద్వారా ఖర్చు తగ్గుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఈఓలు బాలకృష్ణ, వెంకటేష్ మరియు రైతులు పాల్గొన్నారు

## చంద్రుగొండలో వాగును సందర్శించిన జిల్లా ఎస్పీ

### జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** చంద్రుగొండ మండల పరిధిలోని సీతాయిగూడెం నుండి తిప్పనపల్లి వైపు ఉధృతంగా ప్రవహిస్తున్న ఎదుళ్ల వాగును గురువారం ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు,నదులు,చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు మరియు నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు. చంద్రుగొండ పరిధిలోని సీతాయిగూడెం నుండి తిప్పనపల్లి వైపు ఉధృతంగా ప్రవహిస్తున్న ఎదుళ్ల వాగును గురువారం ఎస్పీ సందర్శించారు.

# చేతులెత్తేసిన టీజీఎండిసి

- చిన్న రాయి గూడెం ఇసుక ర్యాంపులకు దారి మేము చూపించలేం
- ప్రత్యామ్నాయం లేకుండా గ్రామాల్లోకి లారీలు రావద్దు
- నేటి నుంచి ఆ ర్యాంపులకు లోడింగ్ కష్టమే







**మణుగూరు ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చిన్న రావి గూడెం గోదావరి ఇసుక ర్యాంపుల నిర్వహణ టీజీఎండిసికి పెద్ద తలనొప్పిగా మారింది. ఇసుక లారీల రవాణా బాధ్యత ఎవరు తీసుకోవాలో అర్థం కాక ప్రత్యామ్నాయ రహదారి లేక లోడింగ్ నిలిపివేసిన పరిస్థితి ఏర్పడింది. గడిచిన మూడు రోజులుగా కమలాపురం గ్రామస్తులు ఇసుక లారీలను తమ గ్రామాల మీదుగా తిరగనివ్వమని అడ్డుకున్న నేపథ్యంలో గ్రామస్తులకు డ్రైవర్లకు మధ్య వాగ్వాదం లోడైన లారీలను వదిలేస్తే వీళ్ళకి వెళ్ళిపోతామని లోడైన లారీల డ్రైవర్లు గ్రామస్తులను ఒప్పించేందుకు గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు డ్రైవర్లు తమ ఆవేదన చెప్పుకునేందుకు రేసింగ్ కాంట్రాక్టర్ టీజీఎండిసి సిబ్బందికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఆహారం మంచినీటి వసతి కూడా లేక మూడు రోజులుగా లోడైన లారీలతో అవస్థలు పడుతుంటే సమస్య పరిష్కారానికి ఒక్కరు ముందుకు రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు నిబంధనలకు విరుద్ధంగా ఆన్లైన్ పేమెంట్ కు అదనంగా రాంప్ వద్ద సుమారు 6000 రూపాయలు వసూలు చేసుకుంటూ తనని దోచుకుంటున్న రేసింగ్ కాంట్రాక్టర్ తమ సమస్యను గాలికి వదిలేసి స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాహనాలను మించి ఉన్నాయని ఇటువంటి రహదారిపై ఇసుక రవాణా చేయడం ఎన్నో కష్టాలతో ర్యాంపు వారికి చేరుకున్న లోడింగ్ తర్వాత తిరిగి వెళ్లాలంటే ఈ గతుకుల రోడ్డుపై చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. తమ సమస్యను పరిక్షణమే పరిష్కరించకుంటే పోలీసులు ఆశ్రయిస్తామని విలేకరులకు తెలియపరిచారు. సమస్య తీవ్రతరం అవడంతో జోక్యం చేసుకున్న మణుగూరు పోలీసులు గ్రామస్తులతో మాట్లాడి పరిష్కారం కోసం ప్రయత్నం చేశారు తమ గ్రామానికి మౌలిక వసతులైన రోడ్డు మంచినీటి సౌకర్యాన్ని కూడా దెబ్బతీసి కాంట్రాక్టర్లు తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక లారీలు వేరే మార్గం ద్వారా మాత్రమే రవాణా జరగాలని పోలీసులతో తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. దీంతో టీజీఎండిసి అధికారులతో మాట్లాడిన మణుగూరు పోలీసులకు వారి వద్ద నుంచి రవాణా ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన హామీ లభించలేదు రేసింగ్ కాంట్రాక్టరీ రోడ్డు చూసుకోవాలని తమకు ఎటువంటి సంబంధం లేదని పోలీసులతో తమ వైఖరి తేలు చెప్పారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని పరిష్కరించేందుకు మణుగూరు సిఐ పాటి నాగబాబు కమలాపురం గ్రామస్తులను ఒప్పించి లోడ్ లారీలు తరలి వెళ్లేలా కృషి చేశారు తాత్కాలికంగా ఈ సమస్యకు పరిష్కారం దొరికినప్పటికీ భవిష్యత్తులో చిన్నరాయిగూడెం రాంపుల నుంచి ఇసుక రవాణా జరగాలంటే ప్రత్యామ్నాయ మార్గం చూసుకోకుంటే టీజీఎండిసి ఆన్లైన్ లోడింగ్ కూడా ఇవ్వలేని తేల్చి చెప్పింది

# వ్యసనాలకు బానిసై బలై పోతున్న బాల్యం

- సొల్యూషన్‌ను హుక్కా లా పీల్చుతున్న పిల్లలు
- గ్రామాల చుట్టూ ఏమి జరుగుతున్న తెలుసుకోలేని పోలీస్.?
- పిల్లలు ఏమి చేస్తున్నారో గమనించని తల్లి, తండ్రులు.
- పసి పిల్లలకు అలవాటు చేస్తున్న దౌర్భాగ్యులు ఎవరు..?



**అశ్వాపురం ఆగస్టు 14 నవభూమి:** ఈ సమాజం ఎటు పోతుంది.. అభం, శు భం తెలియని పసి పిల్లలు వ్యసనాలకు బలి అవుతున్న గమనించని తల్లి, తండ్రులు... పెట్రోలింగ్ లేని పోలీస్ వ్యవస్థ వల్ల యువతరం మత్తు పదార్థాలకు బానిస అవుతుంది. మత్తు పదార్థాలు గంజాయి, గుట్కా, కోకైన్ లాంటి మత్తు పదార్థాలు ఒకప్పుడు పట్నాలలో చూసేవారం.. ఇప్పుడు అవి అన్నీ పల్లెల్లో దర్శనం ఇస్తున్నాయి. అశ్వాపురం మండలం లో గతంలో గంజాయి దొరికిన దాఖలాలు చాలా ఉన్నాయి.. గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు అయిన యువతరం అశ్వాపురం మండలం లో పలు గ్రామాలలో పసి పిల్లల కు కూడ అలవాటు చేసి వ్యాపారాలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల కొద్దిగా పోలీసులు అక్రమ వ్యాపారులపై గట్టి నిఘా పెట్టడం తో అప్పటికే వ్యసనాలకు బానిసైన పసి పిల్లలు మత్తు కోసం వేంపర్లాడుతున్నారు.. సరైన మత్తు పదార్థాలు లభించక సైకిల్ ట్యూబ్ పంచర్ కు వాడే సులోచన అనే కెమికల్ ను తీసుకొని దానిని తలా కొద్దిగా ప్లాస్టిక్ కవర్ లలో వేసుకొని బాగా రుద్దిన తర్వాత దాని నుండి వచ్చిన స్మెల్ పిలుస్తూ మత్తులో జోగుతున్నారు.. విలేకర్ల పరిశోధనలో తేలిన విషయం ఏమిటంటే యువకులే కాకుండా పసి పిల్లలు దీనికి బానిస కావడం బాధాకరం.. మల్లెలమడుగు సొసైటీ గోడౌన్ పక్కన ఉన్న పాఠశాలలో, శివాలయం పక్కన ఉన్న కాలువ గట్టు పై, చీపిరి గుట్ట పై ఉన్న ఫారెస్ట్ గెస్ట్ హౌస్ వద్ద, మొండికుంట డంపింగ్ యార్డ్ పక్కన, ప్రకృతి వనం లో, మల్లెల మడుగు, మొండికుంట లో కొన్ని సెంటర్ల వద్ద గ్రూపులు గా కూర్చొని దర్జాగా మత్తు పీలుస్తూ మత్తులో మునిగి తెలుతున్నారు.. పిల్లల తల్లి, తండ్రులు కూలి పనులలో బిజీ గా ఉండటం పిల్లలకు కలిసి వస్తుంది.మత్తు పదార్థాలకు పిల్లలను బానిసలను చేస్తున్న మధ్యవర్తులు మండల వాసులేనా..... దేశాల అవతల ఉన్న మత్తు పదార్థాలు అవి దాటి రాష్ట్రాలకు అవి దాటి జిల్లాలకు అవి దాటి మండలాలకు వస్తున్నాయంటే దీంట్లో పోలీసుల నిఘా పాత్ర లేదా.అశ్వాపురంలో గంజాయి బానిసలు కోకొల్లలుగా బయటకు వస్తున్నారు దీనిని సప్లై చేసే వారు ఎవరు అది కిరాణా షాప,బడ్డీ కొట్ట,ఏదైనా కాలనీ నా, ప్యాకెట్ల రూపంలో కూడా గంజాయి సులువుగా దొరుకుతుంది అంటే పోలీసులకు యువత భయపడట్లేదా చీకటి అయ్యిందంటే యువత గంజాయి మత్తులో మునుగు తేలుతూ పెద్ద పెద్ద ఆవరణాలు, పాఠశాలలు, నిర్మానుష్యమైన ప్రదేశాలు, గ్రామాల చివరి ప్రదేశాలు, సమాధుల ప్రాంతాలను ఎంచుకుంటుంది. ఇలాంటి ప్రదేశాలలో పెట్రోలింగ్ కచ్చితంగా చేస్తే పాక్షికంగానైనా కొంతమేర అరికట్టవచ్చు ఏమో అని గ్రామ ప్రజలు యొక్క ఆవేదన.. గ్రామాలలో ఎప్పటి కప్పుడు తాజా సమాచారం సేకరించి పెట్రోలింగ్ చేయాల్సిన పోలీసులు.పెట్రోలింగ్ ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది పిల్లలు పూర్తిగా బానిసలు కాకముందేకౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది.మత్తు పదార్థాలు సప్లై చేసే బ్రోకర్ల పై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ముస్లిం విద్యార్థులు బీఈడీ కౌన్సిలింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర మైనార్టీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా



**పాల్వంచ ఆగష్టు 14 నవభూమి ప్రతినిది:** ఈ ఏడాది జరిగిన బి.ఈడి 2025 ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులైన ముస్లిం మైనార్టీ విద్యార్థులు ముస్లిం మైనారిటీ కాలేజీలలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రత్యేక కౌన్సిలింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన ముస్లిం విద్యార్థులు ఈ ఏడాది జరిగిన ఎడ్ సెట్ ర్యాంకు కార్డు, ఇంటర్, డిగ్రీ, 10వ తరగతి మెమోలు, 9 నుండి డిగ్రీ వరకు చదివిన స్టడీ సర్టిఫికెట్లు, టీసి, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్ తో పాటు తొమ్మిది సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకుని బషీర్ బాగ్ నందు గల ముస్లిం యూనివర్సిటీ, ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ నందు జరిగే కౌన్సిలింగ్ కు హజరుకావాలన్నారు. ఈనెల 19న ఫిజికల్ సైన్స్ మ్యాథమెటిక్స్, ఓరియంటల్ లాంగ్వేజ్ విద్యార్థులకు, 20వ తేదీన సోషల్ స్టడీస్ విద్యార్థులకు, 21వ తేదీన బయోలాజికల్ సైన్స్ విద్యార్థులకు కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. ఇతర వివరాల కొరకు టీజీడ్ సెట్ 2025 ఏ సి ఎస్ డబ్ల్యూ -%శ్రీశ్రీ% కన్వీనర్ జుబేర్ నంబర్ 9700375315, 8520860785 లలో సంప్రదించాలన్నారు

# మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తోటకూరి శివయ్య



**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 14 :** మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన తోటకూరి శివయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.టిడిపి రాష్ట్ర నాయకులు శివయ్య ఇటీవల ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని శివయ్య సూర్యాపేట జిల్లా తుంగతుర్తి లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్,షేక్ ఫత్తే అహ్మద్,కామేపల్లి మండల సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల పాలకవర్గాల పదవి కాలం పొడిగింపు హర్షణీయం

**అబ్దుల్లాపూర్ మెట్, ఆగష్టు 14 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని సహకార సంఘాలు, బ్యాంకుల పాలకవర్గాల పదవి కాలం పొడిగింపు పట్ల తెలంగాణ కోఆపరేటివ్ ఏపేక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. సహకార సంఘాలు, కో ఆపరేటివ్ బ్యాంకుల పదవి కాలం ఆరు నెలలు పెంచుతూ ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్యలు మాట్లాడుతూ సహకార సంఘాలు, కోఆపరేటివ్ బ్యాంకుల పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు వల్ల మరింత కాలం రైతులకు సేవ చేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వానికి విన్నవించిన వెంటనే స్పందించి పదవి కాలం పొడగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ప్రగతి మైదానంలో శుక్రవారం జరగబోయే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ నుండి కార్యక్రమం ముగిసే వరకు జరిగే అన్ని ఏర్పాట్లను సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉదయం 9:30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇస్తారు. ఈ కార్యక్రమంలో మార్చ్ పాస్ట్, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక బ్యాక్‌డ్రాప్, పోలీసు సాయుధ దళాల మార్చ్ పాస్ట్, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం వంటి కార్యక్రమాల నిర్వహణ పగడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, డి.ఆర్.డి.ఏ., డ్వామా, వ్యవసాయం, సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానవనం, సూక్ష్మ సేద్యం, తదితర శాఖలు ఏర్పాటు చేసే స్టాల్స్ ఆకర్షణీయంగా ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయాచిత్ర ప్రదర్శనలు, అధికారులకు మరియు విఐపీలకు గ్యాలరీలు, మంచినీటి వసతి, వాహన పార్కింగ్ వంటి సదుపాయాలు పకడ్బందీగా ఉండాలని, వర్షం వచ్చినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రమా, నీవు సాగుతున్నది ఎటువైపు ?!

## ■ భారత రాజ్యాంగ హక్కుల రక్షణ వేదిక కన్వీనర్ మల్లెల రామనాథం



**టేకులపల్లి ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో గురువారం భారత రాజ్యాంగ హక్కుల రక్షణ వేదిక కన్వీనర్ మల్లెల రామనాథం ఒక సుదీర్ఘ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యం వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఎందరో మహానుభావులు తమ ధన,మాన ప్రాణాలను త్యాగం చేసి ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజలనే పాలకులుగా ఎన్నుకొని, ఈ సమాజంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర అన్ని రకాల అవకాశాలను అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందించుట ద్వారా ఈ దేశంలో సామాజిక న్యాయం సాధించడం కోసం, దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. కానీ ఈ 78 సంవత్సరాల మన ప్రజాస్వామ్యం ప్రజల కూడు, గుడ్డ గూడు లాంటి కనీసపు సమస్యలను పరిష్కరించకపోగా పేదవారు మరింత పేదవారిగా ధనవంతులు మరింత ధనవంతులుగా మారిపోతున్నది. ఓటుకున్న విలువను నాటుసారాగా మార్చి ఎన్నికల్లో, ఎన్ని కలలో కంటున్నారు. అమాయక ప్రజలను కొంటున్నారు. యజమాని చల్లే మేతకు అలవాటు పడ్డ పావురాలు ఎగరడం మర్చిపోయినట్లు ప్రభుత్వాలు వెదజల్లే రాయితీలకు అలవాటు పడ్డ ప్రజలు ఎదగడం మర్చిపోతున్నారు. రాజకీయ వ్యాపారాల కోసం, కాంట్రాక్టులకోసం, రాజకీయ ఆధిపత్యం కోసం ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు వారి వారి వ్యక్తిగత అవసరాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజల సమస్యలపై కనీస అవగాహన లేనివారు వడ్లకు బియ్యానికి తేడా తెలియని వారు రాజకీయాలను వ్యాపారంగా కోట్లు,నోట్లు,ఓట్లు, సీట్లుగా మార్చి ప్రజలను బిచ్చగాడుగా మారుస్తున్నారు.ప్రతినిత్యం ప్రజలతో కలిసి మెలసి వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారికి చట్టసభలలో స్థానం లేకుండా డబ్బుమయం చేస్తున్నారు. ఎన్నికలను వందల వేలకోట్ల ఖర్చుతో కూడుకున్నట్లుగా మారిస్తే క్రింది వర్గాల వారు, పేద వర్గాల వారు పేద ప్రజల పక్షాన నిలబడి కలబడేవారు అమ్మో ఎన్నికలా, సీట్ల, అది మన వల్ల అయ్యే పనేనా అని ముందే భయపడి వెనకడుగు వేసి ఎన్నికల సమయంలో సీట్లు అడగకుండా చేసే కుట్ర ఈనాడు జరుగుతున్న ఎన్నికల తతంగములో కనిపిస్తున్నది. నేడు జైల్లో ఉండవలసిన వారు చట్టసభల్లో ఉంటున్నారు చట్టసభల్లో ఉండవలసిన వారు జైలలో మగ్గుతున్నారు. ప్రాణాలు వదులుతున్నారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలు ఎక్కువ చేసినవారే నేడు ఎన్నికల పోటీకి అర్హులు అనే దుర్మార్గపు పరిస్థితి దాపురించింది. ఎన్నికల సంఘంపైన న్యాయవ్యవస్థ దేశ రక్షణ వ్యవస్థ పైన రాజకీయదృక్యం పెరిగిపోయింది. ప్రజలకు ప్రజాస్వామ్యం మీద అసంతృప్తి రగిలిపోతున్నది. ఇది భవిష్యత్తు భారతదేశానికి పెద్ద ప్రమాదంగా మారే పరిస్థితిలు కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలను పరిష్కరించవలసిన పాలకులు లక్షలాది ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కులం అంటూ మతం అంటూ ప్రపంచంలో ఏ దేశంలో లేని దుర్మార్గపు అల్లకల్లోల పరిస్థితులు సృష్టిస్తూ ప్రజలకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. శత్రుదేశంపై యుద్ధం చేసి దేశ ప్రజల ప్రాణాలను రక్షించాల్సినటువంటి పాలకులు దేశ ప్రజల పైననే యుద్ధం చేస్తున్నారు. ప్రజల జీవించే హక్కును హరించి వేస్తున్నారు. ప్రశ్నలేని జగత్తు ప్రశ్నార్థకం అన్నారు పెద్దలు కానీ నేడు ప్రశ్నిస్తే రాజద్రోహం దేశద్రోహంగా భావించి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ప్రభుత్వ రంగాలను జాతీయ సంపదలను మొత్తం కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టి వారికి లక్షల కోట్ల సంపదను సమకూరుస్తున్నారు. ఇటువంటి ప్రమాదకర పరిస్థితిలో స్వాతంత్ర భారతదేశ ప్రయాణం ఆందోళన కలిగిస్తున్నది. ప్రజాస్వామ్యంలో ప్రతిమనిషి ప్రతిసంఘం రాజకీయంగా చైతన్యం కావలసిన అవసరం ఉన్నదని గ్రహించాలి. భారత రాజ్యాంగం మనకు అతి విలువైన ఓటు హక్కును ఇవ్వడమే గాక రహస్య ఓటింగ్ అనే ఆయుధాన్ని కూడా ఇచ్చింది. దాన్ని ఉపయోగించుకొని అన్ని వర్గాల ప్రజలకు చట్టసభల్లో అవకాశం ఉండే విధంగా రాజకీయ వ్యవస్థను నిర్మించుకోవాలి. ఓటుని చైతన్యంతో వేసుకొని రాజులవుతారో లేక ఓటుని అమ్ముకొని బానిసలు అవుతారో ఆలోచించుకోండి అని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ తెలిపారు. కాబట్టి అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతం కావాలని తమకు సేవ చేసే వ్యక్తులను శక్తులను రహస్య ఓటింగ్ ద్వారా గెలిపించుకోవాలని తద్వారా ఈ దేశం ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలవడానికి సామాజిక న్యాయం కోసం ఎన్నో ఆశలతో, ఆశయాలతో మన పూర్వీకులు సంపాదించి పెట్టిన మన ప్రజాస్వామ్య స్వాతంత్ర భారతం కలకాలం నిలవడానికి, చైతన్యవంతమైన ఆలోచన చేయవలసి యున్నది. అట్లు లేనిచో మన పరిస్థితి చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు అనే సామెత లాగా అవుతుంది ఈ దేశ ప్రజల పరిస్థితి.

## కాలి బాటలు తీయడం వలన రైతులకు ప్రయోజనం

**వరి నాట్లను పరిశీలించిన ఏఓ బి.తారా దేవి**

**క్షేత్రస్థాయిలో మెలకులపై రైతులకు అవగాహన**



**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 14 :** కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి గురువారం వ్యవసా య క్షేత్ర పర్యటనలు నిర్వహిం చారు.రైతులు వరి నాట్లు వేస్తుండడంతో నాటు వేయు విధానంలో పాటించాల్సిన మెలకువలను రైతులకు వివరించారు.నారు తీసేట ప్పుడు లేత ఆకుపచ్చ రంగులో ఉన్న నాలుగు నుంచి ఆరు ఆకుల ఉన్న నారును నాటుకు ఉపయోగించాలని కోరారు.వానా కాలంలో చదరపు మీటర్ కు 33 కుదుళ్ళు ఉండే విధంగా నారు పెట్టుకోవాలని సూచించారు. నాటిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల చొప్పున కాలి బాటలు తీసుకోవాలని ఈ విధంగా కాలిబాటలు తీయడం వలన పైరుకు గాలి వెలుతురు బాగా సోకి చీడపీడల ఉధృతి కొంతవరకు అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. ఎరువులు,పురుగు మందులు, కలుపు మందులు వాడడానికి ఈ బాటలు అనువుగా ఉంటాయని,పైరు పరిస్థితిని గమనించడానికి ఈ బాటలు ఎంతగానో ఉపయోగపడ తాయని పేర్కొన్నారు.నారు కొసలు తుంచి నాటు పెట్టుకోవడం వలన ఏమైనా పురుగు సంబంధించిన గుడ్లు ఉన్నట్లయితే నశించిపోతా యని తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కోనేరు



**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో ధూపాటి సీతారాములు-రాజ్యలక్ష్మి దంపతుల కనిష్ట పుత్రుడు నరేంద్రబాబు-దివ్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి శేఖర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## గంజాయి రవాణా కేసులో ముద్దాయికి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేలు జరిమాన

**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** 2023 లో పాల్వంచప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అప్పటి ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై ముభాషీర్ అహ్మద్ ద్వారా 7.250 కిలోల ఎండు గంజాయి ఒక స్కూటీ తో డిటెక్ట్ చేసి కేసు నమోదు చేయగా, అప్పటి పాల్వంచ ఎక్సైజ్ సి ఐ గురునాథ్ రాథోడ్ చే ఛార్జ్ షీట్ దాఖలు చేసిన కేసు నెంబరు ఎస్ సి ఎన్ డి పి ఎస్ 83/2023 సి ఓ ఆ ర్ 14/2023 లో హనుమకొండ కు చెందిన జున్ను మనోహర్ అనే ముద్దాయికి కొత్తగూడెం ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి, రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, 20 వేల రూపాయల జరిమాన విధించారు. ఇట్టి కేసులో పీపీ లక్ష్మీ, కోర్టు లైజన్ ఆఫీసర్ అబ్దుల్ గని పాల్వంచ కోర్టు కానిస్టేబుల్ వై.రామక్రిష్ణ సహకరించారు. పై కేసు శిక్ష పడేలా అంకిత భావంతో పని చేసిన ప్రతి ఉద్యోగి ని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అధికారులు అభినందించారు..

# వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

■ **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు మరో రెండు రోజులు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన హెచ్చరించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి




సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు మరియు అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# రూ.కోటి 40 లక్షలతో బీటీ రోడ్డు ప్రారంభం

■ **హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం**



**అశ్వాపురం ఆగస్టు 14 నవభూమి:** అశ్వాపురం మండలం గొల్లగూడెం నుండి సర్వాయి పాడు బంజర వరకు నూతనంగా నిర్మించబడిన ఒక కోటి 40 లక్షల రూపాయల వ్యయంతో గురువారం బిటి రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి ను ప్రారంభించిన పినపాకా శాసనసభ్యులు పాయం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం పట్టించుకోని ఈ యొక్క రోడ్డు మరియు హై లెవెల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపధకన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. గ్రామ ప్రజలతో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ పథకాలు అయినటువంటి కొత్త రేషన్ కార్డులు, సన్న



బియ్యం పథకం, రైతు బీమా, రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ( రైతు కూలీలకు), 200 యూనిట్ల కరెంటు బిల్లు ఫ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ప్రయాణాలు, ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం లాంటి పథకాల గురించి వివరించగా గ్రామస్తులు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఎంతో మేలు జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ సిడిపిఓరేవతి, విద్యుత్ శాఖా సబ్ ఇంజినీర్ మణిదీప్, ఐ టి డి ఏ డి ఈ మధుకర్, ఏఈ ఐవియన్ ప్రసాద్, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, ఓరుగంటి రమేష్ బాబు, భూ రెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తోట సత్యనారాయణ, ఆవుల రవి, తూము వీరరాఘవులు, తెల్లం వీరభద్రం, ఎండి. షరీఫ్, తాటి సుజాత, పోడియం అనిల్, బొబ్బాల నగేష్, బొబ్బాల వీరన్న, హర్ష నాయక్, గొల్లపల్లి నరేష్, కోలా శశికాంత్, గుర్రం తిరుపతి, రావులపల్లి నరసింహారావు, వల్లేపోగు బాబు, పద్దం నరసింహారావు, ఎస్.కె షారుక్ పాషా, బొబ్బాల సాయి తదితర కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట మిడ్డే మిల్ వర్కర్స్ ధర్నా

■ **అక్టోబర్ 1 నుండి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం బంద్ పెడతాం**

■ **ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**

**కొత్తగూడెం ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం పాఠశాల లో విద్యార్థుల కు మధ్యాహ్నం భోజనం అందించే వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అక్టోబర్ 1 నుండి రాష్ట్ర మొత్తం అన్ని పాఠశాల లో మిడ్డే మిల్ బంద్ పెట్టనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ తెలిపారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వంట కార్మికుల ధర్నా నిర్వహించగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ రెక్కల కష్టం తో వంట కి కావల్సిన నిత్యావసర సరుకులు కోసం పెట్టుబడి పెట్టి విద్యార్థుల కడుపు నింపుతున్న కార్మికులకు ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి బిల్స్ ఇవ్వకుండా జాప్యం చేయటం నెలల తరబడి అప్పుల భారం తో తీవ్రంగా వత్తిడి కి గురి అవుతున్నారు అని అన్నారు, మార్కెట్ లో కోడిగుడ్డు ధర 7 రూపాయలు ఉంటే




ప్రభుత్వం 5 రూపాయలు ఇస్తే మిగతా నష్టం ఎవరూ బారాయించాలి అని అన్నారు, ప్రభుత్వం తక్షణమే మెనూ ధరలు సవరణ చేసి ప్రతి విద్యార్థి కి 25 రూపాయలు ఇవ్వాలి అని కార్మికులు పి ఎఫ్. ఇన్సూరెన్స్. హెల్త్ కార్డు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు, ధర్నా అనంతరం డీఈఓ నాగలక్ష్మి వి సమస్యలు తో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తేన్న పల్లి విజయ లక్ష్మి, ప్రభావతి, మంగ, పద్మ, బుజమ్మ. క్రాంతి, స్వప్న, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన కేంద్రంలో మొక్కలు నాటిన జిఎం







**టేకులపల్లి ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి :** ఇల్లందులోని హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సింగరేణి సంస్థ ఏరియా జిఎం వీసం కృష్ణయ్య మొక్కలు నాటారు. రామచంద్ర మిషన్ సింగరేణి సంస్థల అవగాహన ఒప్పందంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిఎం వెల్లడించారు. గురువారం ఆయన సతీమణి, సింగరేణి సేవా కేంద్రం అధ్యక్షురాలు, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు రమతో కలిసి ఆశ్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరంగం రామలింగేశ్వర రావు, సింగరేణి ఉద్యోగులు, రామచంద్ర మిషన్ అభ్యసిలు పాల్గొన్నారు. తొలుత, మిషన్ అభ్యాసి మాధురి జ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించి, ధ్యానం వలన పొందే ఉపయోగాలను వివరించారు. అభ్యసిలు కళాశాల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మద్యం మత్తులో పరస్పర దాడులు: ఏడుగురు అరెస్టు

## టౌన్ ఏసీపీ రమణమూర్తి వెల్లడి

**ఖమ్మం క్రైం, నవభూమి ఆగస్టు 14 :** మద్యం మత్తులో ఇరువర్గాలు రెచ్చిపోయి పరస్పర దాడులకు తెగబడిన ఘటనలో 11 మందిపై కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. బుధవారం రాత్రి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలో మద్యం మత్తులో రాకేష్ అనే వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడుకోవడంతో రాకేష్ భార్య దుర్గ భవానితో సమీపంలో దుకాణం నడుపుతున్న కవిత, వేణుగోపాల్ వారించడంతో మొదలైన గొడవ, దీనికి పాత కక్షలు, కొంతమంది ఆకతాయిలు జత కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆకతాయిల బ్యాచ్ పెట్రోల్ తెచ్చి షాపు ఎదుట వున్న వస్తువులపై పెట్రోల్ పోసి నిప్పు అంటించిగా పక్కన పార్క్ చేసిన స్కూటీ పాక్షికంగా తగలబడిందని తెలిపారు. దాడుల పాల్పడిన నేపథ్యంలో పరస్పరం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని అన్నారు. మరో ఇద్దరు హాస్పటల్ లో చికిత్స పొందుతూన్నారని, ఇద్దరు పరారీ వున్నారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు ఏమైనా స్వీకరించరా లేదా తెలుసుకునేందుకు గంజాయి కిట్ ద్వారా అందరికి మూత్ర పరీక్షలు నిర్వహించి మాదక ద్రవ్యాలు తీసుకోలేదని నిర్ధారించారు. గంజాయి తీసుకునే వ్యక్తులకు 15 రోజుల వరకు మూత్ర పరీక్షలలో తెలుసుకునే అవకాశం వుంటుందని తెలిపారు. రుదావత్ దుర్గా భవానీ ఫిర్యాదుతో గోపాల్, వేణు, వినోద్, లక్ష్మి, కవిత. బానోత్ వేణు ఫిర్యాదు తో రాకేష్, శ్రీనాధ్, మహేష్ ఉమేష్, వరుణ్ తేజ, కార్తీక్ లపై కేసులు నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు, నిర్ధారణ లేకుండా గంజాయి మత్తులో దాడులు చేశారని, సంభంధిత పోలీస్ అధికారుల వివరణ లేకుండా పత్రికల్లో ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు.

# 25, 26 తేదీలలో ఏఐయుకెఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభలు

## ■ ఏఐయుకెఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్

**పాల్వంచ ఆగష్టు 14 నవభూమి ప్రతినిది:** ఈనెల 25, 26 మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే ఏఐ యుకెఎస్ రాష్ట్ర ప్రథమ మహా సభలను జయప్రదం చేయాలని ఏఐయుకెఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్ పిలుపునిచ్చారు. గురువారం పాల్వంచ లోని స్థానిక టియుసిఐ కార్యాలయంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం పాల్వంచ మండల స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐయుకెఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ ఈనెల 25, 26 తేదీలలో రాష్ట్ర ప్రథమ మహా సభలు మహబూబ్ నగర్ లో జరుగుతాయని, ఈ మహా సభలను రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. రైతు దేశానికి వెన్నుముక అని మన పాలకులు గత ఎనిమిది దశాబ్దాలుగా వట్టి మాటలు చెబుతూ సామ్రాజ్యవాదులకు దేశంలోని బడా పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నారు అన్నారు. నేటికీ మన వ్యవసాయ రంగంపై సామ్రాజ్యవాదుల దోపిడీ, ఆధిపత్యం కొనసాగుతూనే ఉందన్నారు.దేశ అభివృద్ధికి ఉపయోగపడే స్వదేశీ జాతీయ వ్యవసాయ విధానం ఇంకా రూపు దాల్చలేదు అని డబ్ల్యూటీవో విధానాలను అమలు చేస్తూ మన వ్యవసాయ రంగాన్ని తీవ్రమైన సంక్షోభానికి గురిచేస్తూ ఇప్పటికీ సుమారు నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు కారణమయ్యారన్నారు. దేశ జనాభాలో 60% ప్రజలు ప్రధాన జీవనాధారంగా వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని పని చేస్తున్న, మన జాతీయ ఆదాయం జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 14 శాతం మాత్రమే నమోదు అవుతుందన్నారు. నరేంద్ర మోడీ 11 ఏళ్ల అధికారంలో సామ్రాజ్యవాదులకు, స్వదేశీ సంపన్నులైన కార్పొరేట్లకు నమ్మిన బంటుగా పాలన సాగిస్తూ, వ్యవసాయరంగంలో కార్పొరేట్ లకు అనుకూలంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చారన్నారు. ఆ మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం మొత్తం ఏకమై దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించిన కానీ, ఢిల్లీ కేంద్రంగా సంవత్సరం పాటు సాగిన సుదీర్ఘ రైతాంగ ఉద్యమ ఫలితంగా ఆ చట్టాలను రద్దు చేస్తున్నాను అని ప్రకటించి, మళ్లీ



ఎన్నికల అనంతరం యధావిధిగా దొడ్డి దారిన వాటి అమలకు అధికార బిజెపి ప్రభుత్వం పూనుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండ రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరైన గిట్టుబాటు ధర కూడా కల్పించడం లేదన్నారు. జస్టిస్ స్వామి నాథన్ కమీషన్ సిఫారసు మేరకు రైతు పండించిన పంటలకు పెట్టుబడికి అయిన ఖర్చుకు 50 పర్సెంట్ ఇవ్వాలని రిపోర్ట్ ఇచ్చిన, వాటిని బుట్ట దాఖలు చేశాయన్నారు. దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో నెట్టబడుతూ రైతులు, రైతు కూలీలను బతుకు బారమై ఆత్మహత్యలు చేసుకునే విధానాల అమలుకు కారణమవుతున్న ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను ధీటుగా ఎదుర్కోవడానికి అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధామ మహాసభలు ఈనెల 25, 26 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ రూపొందించు కో బోతుందని అందుకోసం జిల్లాలోని రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, వెంకటేశ్వర్లు, దర్గా సాయబ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ రెజిమెంట్ కలశ యాత్రకు ఘన స్వాగతం పలికిన మల్లి బాబు యాదవ్

## ■ స్వాగత కార్యక్రమంలో , చిలకల వెంకట నరసయ్య, నాగ సీతారాములు, కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్,కో కన్వీనర్ కిరణ్ కుమార్



**కామేపల్లి, నవభూమి, ఆగష్టు 14 :** యాదవ రెజిమెంట్‌ను పునరుద్ధరించాలని,యాదవులకు జనాభాపరంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలు వర్గాలక తీతంగా యాదవులు సమస్యలపై పోరాడాలని యాదవులను ఉద్దేశించి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకలమల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్రోగ్రాం కన్వీనర్ సి.కిరణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బీహార్ లోని పాట్నా నుండి చేపట్టిన యాదవ రెజిమెంట్ కలశ యాత్రకు కామేపల్లి మండలం పండితాపురం గ్రామం వద్ద అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున మేళతాళాలతో, యాదవ సాంప్రదాయమైన గంగిరెద్దులాట, కోలాట నృత్యం, పొడ పత్రపు బేరి నాదాలతో, వందలాది మందితో భారీ ఎత్తున గురువారం ఊరేగింపు ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు.పండితాపురం నుండి ఇల్లందు మెయిన్ రోడ్ లోని కొత్త లింగాల కోట మైసమ్మ గుడి వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించి తదనంతరం మహబూబాద్ జిల్లా సరిహద్దు డోర్నకల్ వరకు ర్యాలీ కొనసాగింది.ర్యాలీలో మల్లి బాబు యాదవ్,కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ తో పాటు కోలాటం లో పాల్గొని నృత్యం చేసి యాదవులను ఉత్సాహప రిచారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 1962లో జరిగిన భారత్ చైనా యుద్ధంలో యాదవ రెజిమెంట్ కు సంబంధించి 114 మంది యాదవ సైనికులు వీర మరణం చెందారని, అమరులైన వారి త్యాగాలను స్మరించి, గౌరవించకపోగా యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని,ఆర్థికంగా చాలా వెనకబడి ఉన్న యాదవ కులాన్ని బిసి డి నుండి బిసి ఎ గా మార్చాలని, బీసీ కులాల్లో అత్యధికంగా ఉన్న యాదవులకు చట్టసభల లో తగిన ప్రాధాన్యత కల్పించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిలకల వెంకట నరసయ్య,టిపిసిసి కార్యదర్శి, నాగ సీతారాములు యాదవ్, జక్కుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పోలేబోయిన శ్రీహరి రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యత తో డిమాండ్లు సాధించుకోవచ్చని, ఉత్తర భారత దేశంలో ఇతర బీసీ కులాలను కలుపుకొని యాదవులు రాజ్యాధికారాన్ని శాసిస్తున్నారని, అగ్రకులాల రాజకీయ చదరంగంలో, పావులుగా మారవద్దని, బీసీలలో అధిక సంఖ్య బలం ఉన్న మనమే శాసించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ్ విజన్ నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్,నక్క మహేష్ యాదవ్,జోన బోయిన పాపయ్య,మంద నాగేశ్వరరా వు, దొంత బోయిన ఉపేందర్, అంగడాల నరసింహారావు, కాకన బోయిన నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, కనక బండి విజయలక్ష్మి, మేకల నాగేశ్వరరావు, రాయల వీరన్న, అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, డేగల ఉపేందర్, తెల్లబోయిన రమణ, సత్తి వీరబాబు, జక్కుల బ్రహ్మయ్య,మేకల అశోక్, గడ్డం శ్రీను,మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, కేతబోయిన రాంబాబు, కానబోయిన బిక్షం, చిన్నబోయిన వీరబాబు,సత్తి చిట్టిబాబు,పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, మేకల లక్ష్మీనారాయణ, బండి ఎల్లయ్య, చల్ల మల్లయ్య, సోమనబోయిన మల్లికార్జున రావు, చింతల వెంకయ్య, అరవ లాల్ కృష్ణ తదితర యాదవులు,ఇతర బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల వారు వందలాది మందిగా భారీ ఎత్తున పాల్గొ న్నారు.

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు



**పాల్వంచ ఆగష్టు 14 నవభూమి ప్రతినిది:** పట్టణ పరిధి లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు గురువారం అంబ రాన్నంటాయి. పాఠశాల ప్రాంగణాన్ని సర్వంగా సుందరంగా రంగవల్లులతో అందంగా అలంకరించారు. పూజాదికాలు నిర్వహించి శ్రీకృష్ణుడి లీలా వేషాలను అవతార విశిష్టతను పిల్లలకు చక్కగా వివరించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అందరినీ అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే ఉత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులందరూ ఆటపాటలతో ఆనందంగా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకు ఆ పరమాత్మ పలు అవతారములు ఎత్తి ఈ లోకము ను ఉద్ధరించాడని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ ఈ రామ్మూర్తి, కిట్స్ ఇంచార్జ్ జి.కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తుగా గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**టేకులపల్లి ఆగస్టు 14 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండలంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో గురువారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులతో జరిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి, శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ పంచాంగం ప్రకారం ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపారు. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కృష్ణాష్టమి ఆగస్టు 16వ తేదీ శనివారం నాడు వచ్చింది. శనివారం సెలవు ఉన్నందున ముందస్తుగా పాఠశాలలో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బోడ పూన్య నాయక్, ఉపాధ్యాయులు గంగా, సుధాకర్, భవాని, సునీత, లలిత, సరస్వతీ, రేణుక, రజిత, కావ్య విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ గురువారం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ యాదవ్, పోలీస్ సిబ్బంది, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి మాత్రమే కాకుండా, ప్రతి కార్యాలయంలోనూ జాతీయ జెండాను ఎగురవేయాలని కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

# అయోధ్య ఆశయాల సాధనకు పునరంకితమవుదాం

- జిల్లా కార్యవర్గ సమావేశంలో కార్యదర్శి సాబీర్ పాషా
- రాజకీయ చైతన్యంతో పార్టీ శ్రేణులు ప్రజల్లో మమేకం కావాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం




**పాల్వంచ ఆగష్టు 14 నవభూమి ప్రతినిది:** పేదలు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తుది శ్వాస వరకు పరితపించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరజీవి బీ అయోధ్య ఆశయాల సాధనకు పునరంకితమవుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ, ప్రజా సంఘాలను గ్రామ శాఖల నుండి బలోపేతం చేసి పార్టీ ఇచ్చే కర్తవ్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే అమరులకు మనమిచ్చే ఘనమైన నివాళులని తెలిపారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంగా జరుగునున్నట్లు, ఈ మహాసభలు పార్టీ పురోగతికి ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడే విధంగా చర్చలు తీర్మానాలు చేయబోతున్నట్లు ప్రకటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పూర్తి అవగాహన పెంచుకుంటూ సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమవుతూ జిల్లాలో సిపిఐ ని మరింత బలోపితం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సమగ్ర అభివృద్ధి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఉద్యమాలు నిర్మిద్దామని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానేని అన్నారు. సమ సమాజ స్థాపన- సోసిలిస్టు రాజ్య సాధనే కమ్యూనిస్టుల లక్ష్యం అని, అందుకోసం ఎటువంటి త్యాగాలకైనా వెనకాల పోమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కునేందుకు సిపిఐ సిద్ధంగా ఉందని, పొత్తులు సర్దుబాట్లు ఎన్నికల వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి పంచాయతీలో సిపిఐ కి ప్రాతినిధ్యం వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, నారాటి ప్రసాద్, సర్రెడ్డి పుల్లారెడ్డి, నున్న లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాసరావు, చంద్ర నరేంద్ర కుమార్, కమటం వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, అడుసుమల్లి సాయిబాబా, కంచర్ల జమలయ్య, భూక్య దసురు, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కే ఫహీమ్, బంధం నాగయ్య, అడ్డగర్ల తాతాజీ, మువ్వ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా నేతాజీ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్‌ను సన్మానించిన నాయకులు
- కార్యాలయంలో కళాకారుల దేశభక్తి, జానపద గీతాల ఆలాపన



**పాల్వంచ ఆగష్టు 14 నవభూమి ప్రతినిది:** నేతాజీ యువజన సంఘం 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాల్వంచ పట్టణ పరిధి లోగల వనమా కాలనీ లోని ఆ సంఘం కార్యాలయంలో నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సమాజానికి ఎస్.జె.కె. అహ్మద్ చేస్తున్న సేవలను అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు భార్గవ్ సాయి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మంజూరు, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు ఆయనను ఘనంగా సన్మానించారు. నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ నేతృత్వంలో మరెన్నో సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడమే కాదు, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కూడా చాలా అవసరం అని అన్నారు. సమాజసేవతో పాటు ప్రజలకు చట్టాలపై పూర్తిగా అవగాహన కల్పించడానికి కూడా నేతాజీ యువజన సంఘం కృషి చేస్తోందన్నారు. పేద విద్యార్థులకు అండగా ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేపట్టామని, కరోనా సమయంలో కూడా శానిటైజర్లు, మాస్కులు, అందజేసి కరోనా పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ప్రస్తుతం యువకులకు క్రీడా స్ఫూర్తి, దేశభక్తి పెంపొందిస్తున్నామని నేతాజీ యువజన సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు మునుముందు ఇలానే కొనసాగిస్తూనే ఉంటా మని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జరిగిన దేశభక్తి గీతాల ఆలాపన కార్యక్రమంలో సినీ జానపద గాయకులు పెద్దిపాక విజయ్, న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ ఖాసిం, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ బాషా తమ పాటలతో అందరిని అలరించి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అక్బర్, అబ్దుల్ రజాక్, అబ్దుల్ రావూఫ్, ఎం. సంతోష్, పి.రమేష్, ఉబ్బెన శ్రీను, ఓలపల్లి రాంబాబు, సక్కుబాయి, విజయ, ప్రవళిక, హరి సాయిరాం, చిమ్మి నాయుడు, భావ్ సింగ్, ఎం.డి. ఆసిఫ్ పాల్గొన్నారు.

